పూర్తికావొచ్చిన వైకుంఠధామం

- రూ.కోటి అంచనా వ్యయంతో చేపట్టిన నిర్మాణ పనులు
- చివరి మజిలీకి ఇబ్బందులు లేకుండా సకల వసతులతో శ్మశానవాటిక
- త్వరలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు


వైకుంఠధామం ఆర్చి


విజిటర్స్ గది

మోత్కూరు : చివరి మజిలీకి చింతలేకుండా ఊరూరా రాష్ట్ర ప్రభుత్వం వైకుంఠధామాలు నిర్మిస్తోంది. ఇందులో భాగంగా మండల కేంద్రంలో కోటి రూపాయలతో చేపట్టిన వైకుంఠధామం పనులు పూర్తికావొచ్చాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీఓ 65 కింద వైకుంఠధామం నిర్మాణ పనులకు రూ.1 కోటి నిధులు కేటాయించింది. బిక్కేరు చెంతన 245 సర్వే నంబర్‌లోని 2.26 ఎకరాల పాత శ్మశాన వాటిక స్థలంలోనే నూతన వైకుంఠధామం నిర్మిస్తున్నారు. వైఎంఆర్ ప్రాజెక్టు టెండర్ దక్కించుకుని పనులు ఇప్పటికే 90శాతం పనులు పూర్తికాగా మరో 10శాతం పనులు పెండింగ్‌లో ఉన్నాయి. నిర్మాణ పనులను పబ్లిక్‌హెల్త్ డిపార్ట్‌మెంట్ ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. వైకుంఠధామంలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

సకల వసతులతో..

వైకుంఠధామాన్ని సకల వసతులతో నిర్మిస్తున్నారు. చివరి చూపు కోసం వచ్చే మృతుడి సంబంధించిన కుటుంబీకులు,ఆత్మీయులు, సన్నిహితులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. అందుకు అనుగుణంగా వైకుంఠధామంలో పూజా మండపం, బర్నింగ్ ప్లాట్‌ఫామ్, గుడ్‌స్టోర్ రూం, విజిటర్ షెడ్డు, టాయిలెట్స్ బ్లాక్, దింపుడు కళ్లెం, రెండు వైపులా ప్రహరీ, స్నానాల గదులు, ఆర్చి, నీటి సదుపాయం, డ్రెస్సింగ్ రూం, 285 మీటర్ల దూరం సీసీ రోడ్డు పనులను పూర్తి చేశారు. వాటర్ ట్యాంకు, ఎలక్ట్రికల్, ప్లంబర్ పనులు చేయాల్సి ఉంది.

అందుబాటులోకి తీసుకురావాలి



వైకుంఠధామం నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయించాలి. చివరి చూపుకోసం వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నివసతులు కల్పించారు. వైకుంఠధామంలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరుతున్నాం

– సజ్జనం మనోహర్, మోత్కూరు

మెరుగైన సదుపాయాలు అందనున్నాయి



నూతన వైకుంఠధామం నిర్మాణంతో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందనున్నాయి. గతంలో శ్మశానవాటికలో సౌకర్యాలు లేక ఇబ్బందులు ఉండేవి. వైకుంఠదామం నిర్మాణంతో అన్ని రకాల సదుపాయాలు కల్పించబడ్డాయి. ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు కోసం గ్రీనరీ చర్యలు చేపడతారు.

– తీపిరెడ్డి సావిత్రి, చైర్‌పర్సన్, మోత్కూరు

90శాతం పనులు పూర్తి చేశాం

వైకుంఠధామానికి రూ.1 కోటి అంచనా వ్యయంతో ప్రభుత్వం నిధులు కేటాయించింది. నిర్మాణం పనులను 90 శాతం పూర్తి చేశాం. ఇప్పటి వరకు ఒక్క బిల్లు రాలేదు. మరో 10శాతం పనులు పెండింగ్‌లో ఉన్నాయి. బిల్లులు వస్తే మిగిలిన పనులు పూర్తి చేస్తాం

– యాసర్ల మల్లికార్జున్‌రెడ్డి, కాంట్రాక్టర్

ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం



ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

భువనగిరిటౌన్ : ప్రభుత్వ పాఠశాలలోకి, సంక్షేమ హాస్టల్స్‌లోకి విద్యార్థి సంఘాలు, మీడియా వారు అనుమతులు లేకుండా రావొద్దని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవసేన ఇచ్చిన ఆదేశాలను నిరసిస్తూ జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఏఐఎస్ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సమాఖ్య) ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వస్తువుల అభిలాష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలు, హాస్టల్స్ లోకి, స్కూల్స్ పరిధిలోకి విద్యార్థి సంఘాలు, మీడియాను రావద్దని చెప్పడం నిజంగా సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ స్కూల్లో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు పడే ఇబ్బందులు అంతా ఇంతా కాదని, సంక్షేమ హాస్టల్స్ లో కనీసం డైనింగ్ హాల్ సదుపాయం లేక వర్షంలోనే నిలబడి విద్యార్థులు భోజనం చేస్తున్న ప్రభుత్వానికి ఉలుకు పలుకు లేదన్నారు. సమస్యలు ఎక్కడ బయటపడితే ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ప్రజలకు తెలిసిపోతుందని, వచ్చే ఎన్నికల్లో ఇది వారికి ఎదురుదెబ్బగా ఉంటుందని భావిస్తూ ఒక ఆలోచన చేసి విద్యార్థి సంఘాలను, మీడియాను రావొద్దనడం దుర్మార్గమని వాపోయారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వస్తువుల అభిలాష్, జానీ, ధనుష్, బలసాయి, గణేష్, అఖిల్, కోమల్, భాను, భగవాన్ పాల్గొన్నారు.

న్యాయవాదిని హత్య చేసిన దుండగులను శిక్షించాలి

భువనగిరి : బెజవాడ బార్ అసోసియేషన్ సభ్యుడు, న్యాయవాది అదిశేష వితల్‌ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు కుక్కదూగు సోమయ్య, తడక మోహన్, పాల్వంచ జగత్, శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి, కుమార్, బోద్దు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

మన్‌కీబాత్ వీక్షించిన బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్‌కీబాత్ 103వ ఎపిసోడ్‌ను పలువురు బీజేపీ నాయకులు ఆదివారం వీక్షించారు. కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, పాలకూర్ల జంగయ్య, ఊడుగు యాదయ్య తదితరులు ఉన్నారు.

దుండగులను శిక్షించాలి

వలిగొండ : కొల్లు నర్సిరెడ్డి హత్యకు కారకులైన దుండగులను కఠినంగా శిక్షించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

క్లుప్తంగా

మత్స్యకార్మిక సంఘం కమిటీల ఎన్నిక

రాజాపేట : మండలంలోని రఘునాథపురం మత్స్యకార సంఘం చైర్మన్‌గా బత్తెం బాలరాజు, వైస్ చైర్మన్‌గా ఎర్ర మల్లేశం ఎన్నికయ్యారు. నూతన చైర్మన్, వైస్ చైర్మన్లను ఆదివారం కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, ఎస్సీ సెల్ కార్యదర్శి చల్లూరు చిన్నపోచయ్యలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిట్టల కృష్ణమూర్తి, గౌరైంకల సంజీవ, సిద్దులు, బత్తెం నర్సింహులు, పిట్టల సాయిలు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని శర్బనాపురం గ్రామంలో మత్స్యకార్మిక సంఘం ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా ఏదు లింగయ్య, ఉపాధ్యక్షుడిగా వెంకటేష్, కార్యదర్శిగా వడ్డెపు శ్రీశైలంలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాములు, సత్యనారాయణ, నర్సింహులు, దశరథ, జాహంగీర్, రాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కురుమ యువజన సంఘం అధ్యక్షుడిగా జూకంటి మధు


మధుని సన్మానిస్తున్న కురుమ సంఘం నాయకులు

మోటకొండూర్ : పట్టణ కురుమ యువజన సంఘం ఎన్నికలను ఆదివారం కురుమ సంఘం అధ్యక్షుడు బాల్ద సిద్దులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ ఎన్నికల్లో యువజన సంఘం అధ్యక్షుడిగా జూకంటి మధు, ఉపాధ్యక్షుడిగా నారి మనోజ్, ప్రధాన కార్యదర్శిగా భూమండ్ల మురళి, కార్యదర్శిగా రేగు మణికంఠ, కోశాధికారిగా కాదూరి మధు, కార్యవర్గ సభ్యులుగా బాలసిద్దులు, భూమండ్ల ఉమేష్, ఉదయ్, భూమండ్ల ప్రశాంత్, నారి నరేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో భూమండ్ల అశోక్, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉర్సు

భువనగిరిటౌన్ : భువనగిరిలోని పత్తి కంపెనీ వద్ద గల హాజరత్ కల్మ్ హుస్సేన్ కల్మ్ మూర్తుజా ఉర్సును ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛాదర్ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండీ షరీఫ్, ఎండీ ఇక్బాల్ చౌదరి, ఎండీ అజీమ్, ఎండీ అమీరుద్దీన్, ఎండీ కాజమ్, యూసఫ్, జావీద్, పప్పు అంజాద్, జగన్, షైక్ మీరా, ఇర్షాద్ పాల్గొన్నారు.

30మంది యువకులకు లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేత

భువనగిరి : మండలంలోని కూనూరు గ్రామానికి చెందిన ఎంపీటీసీ, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం శివానంద్ ఆదివారం 30 మంది యువకులు లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేశారు. ఇటీవల ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా స్వీకరించిన దరఖాస్తుదారులకు చేసుకున్న వారికి లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేసినట్లు తెలిపారు.

టార్పాలిన్ల పంపిణీ


టార్పాలిన్లు అందజేస్తున్న వెంకటేశ్‌గౌడ్

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రరెడ్డి సహకారంతో ఆదివారం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేశ్ టార్పాలిన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు వీసం రాజయ్య, మల్లేశం, నర్సింహులు, విజయ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కోమటిరెడ్డిని కలిసిన నాయకులు


ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూరు(ఎం): పలు అభివృద్ధి పనులకు నిధుల మంజూరు కోసం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు(ఎం) మండలం మొరిపిరాల–ఆత్మకూరు(ఎం), కొరటికల్–ఆత్మకూరు(ఎం) బిక్కేరు వాగు మీద కాజ్‌వేల నిర్మాణానికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, తండ శ్రీశైలం, సిద్దులు, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని గోకారం గ్రామానికి చెందిన కట్ట శ్రీను ఇటీవల మృతిచెందాడు. మృతుడి కుటుంబాన్ని ఆదివారం బీజేపీ నాయకుడు ఏలే చంద్ర శేఖర్ పరామర్శించి ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్బు రమేష్, రాదారపు మల్లేశం, భాషయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


మోత్కూరు : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వలిగొండ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997 – 98 బ్యాచ్ పదవతరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాలులో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని సందడి చేశారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిర్యాల వెంకటేష్,బత్తిని వెంకటేష్,కొడె ముత్యాలు,పబ్బు సుధాకర్,వంగాల వెంకన్న, పోలేపాక జానకి రాములు, నానచర్ల రమేష్, కనకాల శ్రీను,పల్లెర్ల సుధాకర్,కవిత, విజయ, పావని పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002–03 ఎస్‌ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు అనంతరం తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు.


వలిగొండ : ఆత్మీయ సమ్మేళంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువు


మాట్లాడుతున్న సీత

భువనగిరిటౌన్ : బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, పీడబ్ల్యూఓ జిల్లా కార్యదర్శి సీత, వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ణం పద్మ డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మణిపూర్ అల్లర్లపై స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. సభ్య సమాజం తలదించుకునేలా మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరిగినటువంటి సంఘటన మణిపూర్ రాష్ట్రానికే కాకుండా భారతదేశంలో ఉన్న మహిళా సమాజం మొత్తం కించపరచబడిందని అక్కడ అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కనీసం స్పందన లేకుండా దేశ ప్రధాని మణిపూర్‌లో జరిగిన సంఘటనపై మాట్లాడకుండా మౌనంగా ఉండడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్యధికంగా మహిళల మీద దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు హత్యలు అధికంగా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బట్టు రామచంద్రయ్య, బర్రె జహంగీర్, బాల్‌నర్సయ్య, బాలరాజు, మల్లేశం, పుష్ప, నరసింహ, అతహార్, కొడారి వెంకటేష్, శ్రీనివాసచార్యులు, పురుషోత్తం రెడ్డి, మల్లారెడ్డి, రాంబాయి, బండారు రవివర్ధన్, గోవింద్, నాగమణి, అమీద్, గడ్డం వెంకటేష్, ముత్యాలు, వివేకానంద, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్య పెడుతున్న బీఆర్ఎస్


మాట్లాడుతున్న పోతంశెట్టి వెంకటేశ్వర్లు

భువనగిరిటౌన్ : ప్రజలను మభ్య పెడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. . ఆదివారం భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పైసల రాజకీయాన్ని పూర్తిగా నిర్మూలించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలకు సేవ చేయడం మరిచి పైసలు పెట్టి ఓట్లను ,నాయకులు కొనుగోలు చేసే పనిలో నిమగ్నమయ్యారని ఆరోపించారు. ఎవరు అధైర్య పడొద్దన్నారు. కుంభం అనిల్‌కుమార్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను బీఆర్ఎస్‌లోకి చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు కూర వెంకటేశం, నాయకులు రవికుమార్, సోమయ్య, తహేర్, బాలరాజు, రాషేద్, ఏజాజ్, వెంకటరమణ, నర్సింహ, శ్రీనివాస్, హారున్‌షరీఫ్, ముల్తానిషా, విద్యాసాగర్, సురేష్, శ్రీధర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్ష పదవి సంజీవరెడ్డికి ఇవ్వాలి

గుండాల : డీసీసీ అధ్యక్ష పదవి అండెం సంజీవరెడ్డికి ఇవ్వాలని మాజీ జెడ్పీటీసీ కోలుకొండ యాదగిరి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. 40 సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రామికుడిలా పని చేసిన వ్యక్తికి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు.

చెరువు కట్టను ధ్వంసం చేసిన సర్పంచ్‌పై చర్య తీసుకోవాలి

ఆత్మకూరు(ఎం): చెరువు కట్టను ధ్వంసం చేసిన సర్పంచ్ కోల సత్తయ్యపై చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు కొలువుల హరినాథ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని కొరటికల్‌లో నల్లచెరువు కట్టను ముదిరాజ్ మహాసభ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు చామకూర అంజనేయులు, కార్యదర్శి బెజ్జరబోయిన మురళి, ముదిరాజ్ సంఘం ఇన్‌చార్జ్ చామకూర నారాయణ, కల్వల నర్సయ్య, చామకూర పెంటయ్య, ముత్తయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న హరినాథ్

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె


తుర్కపల్లి : పంచాయతీ కార్మికులతో మాట్లాడుతున్న దూదిమెట్ల బాలరాజు



మోత్కూరు : సమ్మెలో పాల్గొన్న కార్మికులు

యాదగిరిగుట్ట రూరల్: తమ సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం కొనసాగింది. గత కొన్ని రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తమకు పే స్కేలును పెంచాలని, రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామనర్సయ్య, బాలరాజు, ఎల్లంల సత్యనారాయణ, శ్రీనివాస్, నర్సింహ, స్వామిదాసు, నవీన్, స్వప్న, జగత్, క్రిష్ణ, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె ఆదివారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రవి, రాములు, రమ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

తుర్కపల్లి: పంచాయతీ కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని గొర్రెల, మేకల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో చేస్తున్న పంచాయతీ కార్మికులతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, నాయకులు రాసాల ఐలేష్‌యాదవ్, జాహంగీర్, పాండు, యూనియన్ అధ్యక్షులు లక్ష్మీనర్సయ్య, స్వామిగౌడ్, శ్రీశైలం, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం 25వ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో చాంద్‌పాష, లింగస్వామి, ఉపేందర్, బాబు, శారద, శంకర్, స్వామి, పద్మ, నర్సింహ, రాణి, శైలజ, యాదమ్మ, రామచంద్రం, నరేశ్, లక్ష్మమ్మ, శశికళ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మొండివైఖరి వీడాలి

బొమ్మలరామారం : పంచాయతీ కార్మికులపై ప్రభుత్వం మొండివైఖరి వీడాలని వైఎస్సార్‌టీపీ జిల్లా ఉపాధ్యక్షులు సుర్వీ వెంకటేష్ గౌడ్ అన్నారు. పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెకు ఆదివారం ఆయన తన సంఘీభావం తెలిపి మాట్లాడారు. కనీస వేతనాలు ఇవ్వకుండా పంచాయతీ కార్మికులతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందన్నారు. ఉద్యోగ భద్రత కలిస్తు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇండ్ల శ్రీనివాస్, కార్మికులు గంగొజు లక్ష్మీకాంతం, సిద్దింకి యాదగిరి,పద్మ, నర్సింహ్మ, సాయిలు, అమీర్ అలీ, ఎల్లమ్మ, బాలయ్య, సత్తయ్య, లక్ష్మి, మైసయ్య పాల్గోన్నారు.

మోత్కూరు : పంచాయతీ కార్మికులు చేస్తున్న రాష్ట్ర వ్యాప్త సమ్మె ఆదివారం 25వ రోజుకు చేరింది. సమస్యలు పరిష్కరించండి మహాప్రభో అంటూ దండాలు పెడుతూ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల జిల్లా కార్యవర్గ సభ్యుడు సూరారం భాస్కర్, మండల శాఖ అధ్యక్షులు సూరారం నాగయ్య, బుచ్చమ్మ, ఝాన్సీ, స్వామి, కృష్ణ, బంగారు, ఎల్లమ్మ, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెపై ప్రభుత్వం స్పందించాలని హంస ఫౌండేషన్ అధ్యక్షురాలు చెరుకు లక్ష్మి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే చాంద్ డిమాండ్ చేశారు. ఆదివారం రామన్నపేటలో పంచాయతీ కార్మిలకు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామాలు మురికి కూపాలుగా మారుతుంటే పాలకులు ఎందుకు స్పందించడం లేదన్నారు. అనంతరం కార్మికులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లాఅధ్యక్షుడు బండెల భిక్షం, మండల కార్యదర్శి నకిరేకంటి రాము, శుభకోటి శ్రీనివాస్, దొంత నర్సింహ, పాలెం స్వామి, ముత్యాల సాయిలు, దండిగ సైదులు, ఆవనగంటి మహేష్, కందుల నర్సింహ, మంటి నాగరాజు గాదె సాయిలు బాచుపల్లి సైదులు జింక లింగయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

గుండాల : సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్మికులు చేపట్టి సమ్మె ఆదివారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో కార్మికులు పరశురాములు, శేఖర్, రాములు, శ్రీను, సురేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం 25వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు బాలెంల మల్లయ్య, శివ, సోమన్న, అవిలయ్య, బీరప్ప, నర్సింహ, సజ్జు, చంద్రయ్య, మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం కొనసాగింది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కనీస వేతనం రూ. 19వేలు, ఉద్యోగ భద్రత, ప్రమోషన్లు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోసంగి పరమేష్, బోగారం వీరస్వామి, గంధమల్ల నరసింహ్మ, ఆడెపు ఇస్తారి, బోనగిరి వెంకటేష్, కృపాకర్, పెద్దులు, భిక్షపతి, భాగ్యమ్మ, అశోక్, దయాకర్, అరుణి, ఎల్లమ్మ, సర్వయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.


బొమ్మలరామారం : సమ్మెకు మద్దతు తెలుపుతున్న వెంకటేష్ గౌడ్


యాదగిరిగుట్ట రూరల్: సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్మికులు


రామన్నపేట : సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న చెరుకు లక్ష్మి

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి


అవగాహన కల్పిస్తున్న ఎస్సై వెంకటశ్రీను

ఆలేరురూరల్ : సైబర్ నేరాలపై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరమని ఆలేరు ఎస్సై వెంకటశ్రీను అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ లో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, గుర్తు తెలియని వ్యక్తులు పంపే మెసేజ్‌లపై క్లిక్ చేయవద్దని తెలిపారు. ఒకవేళ అనుకోకుండా సైబర్ నేరగాళ్ల బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటే తక్షణమే పోలీసులకు తెలియజేయాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీ రద్దు చేసేవరకు ఉద్యమం ఆగదు

చండూరు : గట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ రద్దు చేసే వరకు ఉద్యమం ఆగదని ఫార్మా కంపెనీ వ్యతిరేక అఖిలపక్ష కమిటీ కన్వీనర్ కర్నాటి మల్లేశం అన్నారు. ఆదివారం గట్టుప్పల్ మండలం కమ్మగూడెం లో అఖిల పక్ష నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఇడెం కైలాసం, సత్తయ్య, ప్రసాద్ ఉన్నారు.

హామీలు అమలు చేయాలి

మునుగోడు : ఉప ఎన్నిక సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో మక్కెన అప్పారావు వెంకటేష్, సింగం గిరిధర్, పోడపంగి సైదులు, మొగుదాల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వనభోజనాలకు వెళ్లిన గిరిజనులు

రాజాపేట : మండలంలోని పుట్టగూడెం గిరిజన తండావాసులు ఆదివారం వనభోజనాలకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సేవాలాల్‌కు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మాడోతు దేవి రాములు నాయక్, ఉప సర్పంచ్ మంచనాయక్, లక్ష్మణ్ నాయక్, విఠల్ నాయక్, రాంజీ నాయక్, మన్యా పాల్గొన్నారు.


వన భోజనాలకు వెళ్తున్న గిరిజనులు

సంతోష్ నాయక్‌కు డాక్టరేట్


డాక్టరేట్ అందుకుంటున్న సంతోష్‌నాయక్

భువనగిరి : లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్‌కు డాక్టరేట్ లభించింది. యువత విద్య వైపు మళ్లించడం, బాల్యవివాహలు నిర్మూలన అవగాహన సదస్సు, లంబాడీ హక్కుల సాధన, సామాజిక సేవా రంగంలో చేసిన కృషికి గాను తమిళనాడు రాష్ట్రంలోని ఏసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఆదివారం తమిళనాడులోని హుసూర్‌లో జరిగిన కార్యక్రమంలో సంతోష్ నాయక్‌కు డాక్టరేట్‌ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటి అడ్వైజరీ విజయన్, మాజీ ఎమ్మెల్యే మనోకరన్, డాక్టర్ నారాయణ తదితరలుఉ పాల్గొన్నారు.

మణిపూర్‌లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలి

చౌటుప్పల్ : మణిపూర్‌లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ ఆదివారం క్రైస్తవసంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి కాలేబు, కె.డావిడ్, సాగర్, శత్రజ్ఞ, అచార్య, యోసెస్, సృజన్‌పాల్, యాకూబు, యోహన్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.